# మొక్కల్లో ప్రత్యుత్పత్తి

1. జాతి లక్షణాలు శాశ్వతంగా ఉండేటట్లు చేసే జీవక్రియ ?
జ. ప్రత్యుత్పత్తి

2. ఓ జీవి తన జీవిత కాలంలో తన లాంటి మరో తరం జీవులను ఉత్పత్తి చేసే శక్తి ?
జ. ప్రత్యుత్పత్తి

3. స్త్రీ, పురుష బీజకణాల కలయిక వల్ల జరిగే ప్రత్యుత్పత్తి ?
జ. లైంగిక ప్రత్యుత్పత్తి

4. బీజకణాల సంయోగం లేకుండా కొత్త తరం జీవులు ఉత్పత్తి అవ్వడం ?
జ. అలైంగిక ప్రత్యుత్పత్తి

5. జన్యు సంబంధ తేడాలకు ఎక్కువ అవకాశం ఉన్న ప్రత్యుత్పత్తి ?
జ. లైంగిక ప్రత్యుత్పత్తి

6. జీవ పరిణామంలో ప్రకృతి వరణానికి ఎక్కువగా సహాయపడే ప్రత్యుత్పత్తి?
జ. లైంగిక ప్రత్యుత్పత్తి

7. ఒకే జనకుని ప్రమేయం ఏ ప్రత్యుత్పత్తిలో ఉంటుంది?
జ. అలైంగిక ప్రత్యుత్పత్తి

## శాఖీయోత్పత్తి

8. పుష్పం నుంచి కాకుండా మొక్క ఏ ఇతర భాగాల నుంచైనా కొత్త మొక్కలు ఏర్పడుట?
జ. శాఖీయోత్పత్తి

9. అలంకరణకు, ఉద్యానవన మొక్కల అభివృద్ధికి ఉపయోగించే ప్రత్యుత్పత్తి?
జ. శాఖీయోత్పత్తి

SAKSHI

10. తక్కువ కాలంలో ఎక్కువ సంఖ్యలో మొక్కల ఉత్పత్తికి ఉపయోగపడే ప్రత్యుత్పత్తి?

జ. శాఖీయోత్పత్తి

11. కోరకీ భవనానికి, అంటు కట్టడానికి ఉపయోగపడేది ?

జ. శాఖీయోత్పత్తి

12. జనక తరంలో ఉండే స్థిరమైన, ప్రత్యేక లక్షణాలను తర్వాతి తరాలకు అందించడంలో ఉపయోగపడేది?

జ. శాఖీయ ప్రత్యుత్పత్తి

13. కాండం చివర ఏర్పడే కోరకాలను ఏమంటారు?

జ. అగ్ర కోరకాలు

14. పత్ర గ్రీవంలో ఏర్పడే కోరకాలు?

జ. గ్రీవ కారకాలు

15. మొక్క పెరుగుదలకు సహాయపడే కోరకాలు?

జ. శాఖీయ కోరకాలు

16. పుష్పాలు ఇచ్చే కోరకాలు?

జ. పుష్ప కోరకాలు

17. కణుపుల ద్వారా శాఖీయోత్పత్తి జరిపే మొక్కలు ?

జ. గడ్డి మొక్కలు

18. బంగాళా దుంపలో రూపాంతరం చెందిన భాగం ?

జ. కాండం

19. బంగాళా దుంపలో ప్రత్యుత్పత్తి శక్తి కలిగిన భాగాన్నేమంటారు?

జ. కన్ను

20. పత్రో పరిస్థిత కోరకాలు ఉన్న మొక్కలు?
జ. బ్రయోఫిల్లమ్(రణపాల)

21. వేరు మొగ్గల ద్వారా శాఖీయోత్పత్తి జరిపే మొక్కలు?
జ. వేప, కరివేపాకు

22. సఫలత రేటు అధికంగా ఉన్న కృత్రిమ శాఖీయోత్పత్తి పద్ధతి ?
జ. ఛేదనం

23. ముదిరిన లేదా గట్టి దారు ఛేదన మొక్కలకు ఉదాహరణ?
జ. గులాబి, మందార

24. కొంచెం గట్టిదారు ఛేదనాలు ?
జ. పిసినిక, స్వర్ణ గన్నేరు

25. మృదు దారు ఛేదనాలకు ఉదాహరణ?
జ. డాలియా, జరేనియం

26. కాండ ఛేదనంలో ఉపయోగించే హార్మోను ?
జ. IIA, IBA, NAA

27. కేరట్‌లో వేటి ద్వారా శాఖీయోత్పత్తి జరుగుతుంది?
జ. వేళ్ల ఛేదనాలు

28. ఛేదనాల వల్ల వ్యాప్తి కష్టమైనప్పుడు ఆకర్షణీయమైన మరో ప్రత్యామ్నాయ పద్ధతి ?
జ. అంటు తొక్కుట

29. తల్లి మొక్కలను అంటి పెట్టుకుని ఉండే కాండాల నుంచి వేళ్లు ఏర్పడిన వాటిని ఏమంటారు?
జ. అంట్లు

SAKSHI

**30. కొమ్మ అంటు తొక్కడం పద్ధతి ద్వారా శాఖీయోత్పత్తి జరిపే మొక్కలు?**

జ. క్రోటాన్, ఎగబాకే మొక్కలు

**31. దానిమ్మ, నిమ్మ, నారింజ, జామ మొదలైన పెద్ద పండ్ల మొక్కల్లో అంటు కట్టే విధానాన్నేమంటారు?**

జ. గూటీ పద్ధతి

**32. వివిధ మొక్కల లక్షణాలు ఒకే మొక్కలో ఉండేటట్లు చేసే విధానం?**

జ. అంటు కట్టుట

**33. రెండు మొక్కలను జోడించి వాటి పెరుగుదల కొనసాగించే శాఖీయ పద్ధతి ?**

జ. అంటు కట్టుట

**34. అంటు కట్టే పద్ధతిలో ఓ మొక్కతో జోడించిన కొత్త మొక్కను ఏమంటారు?**

జ. సయాన్

**35. సయాన్‌కు ఆశ్రయం, ఆధారం ఇచ్చే మొక్కను ఏమంటారు?**

జ. స్టాక్

**36. పనికి రాని మొక్కలను వాంఛనీయ రకాలుగా మార్చే పద్ధతి ?**

జ. అంటు కట్టుట

**37. అంటుకట్టడంలో రకాలు ?**

జ. 1) ఎప్రోచ్ అంటు కట్టడం –సపోట, మామిడి, జామ

2) నెరియచేసి అంటు కట్టడం

3) నాలుక మాదిరి అంటు కట్టడం

4) మొగ్గలతో అంటు కట్టడం

**38. V ఆకారంలో కొమ్మను కత్తిరించి అంటుకట్టే పద్ధతి ?**

జ. నెరియ చేసి అంటుకట్టడం

SAKSHI

39. స్టాకు బెరడు మీద T ఆకారంలో గాటు పెట్టే పద్ధతి ?
జ. మొగ్గలతో అంటు కట్టే పద్ధతి

40. మొగ్గలతో అంటుకట్టే పద్ధతి ఏ మొక్కల్లో జరుగుతుంది?
జ. ఆపిల్, నారింజ, గులాబి

41. కాండపు ఛేదనాల్లో కాండానికి ఏటవాలు గాయం చేసే స్థలం?
జ. కణుపు కింది భాగం

42. పిలక మొక్కల ద్వారా శాఖీయోత్పత్తి జరిపే మొక్క?
జ. చామంతి

43. బంగాళా దుంపలో పూర్తి మొక్కను ఇవ్వగలిగే శక్తి కలిగిన భాగం ?
జ. కన్ను

## అలైంగిక ప్రత్యుత్పత్తి

44. యాదృచ్ఛిక పరివర్తన ద్వారా మాత్రమే జన్య సంబంధ తేడా ఉండే ప్రత్యుత్పత్తి?
జ. అలైంగిక ప్రత్యుత్పత్తి

45. అలైంగిక ప్రత్యుత్పత్తిలో జరిగే విభజన?
జ. సమ విభజన

46. శిలీంధ్రాల్లో అలైంగికోత్పత్తి వేటి ద్వారా జరుగుతుంది?
జ. సిద్ధ బీజాలు

47. సిద్ధబీజాలు వేటిలో ఏర్పడుతాయి?
జ. సిద్ధ బీజాశయం

48. కొనీడియాల ద్వారా అలైంగిక ప్రత్యుత్పత్తి జరిపే మొక్క?
జ. ఆస్పర్జిల్లస్

49. ద్విదావిచ్ఛిత్తిలో అలైంగిక ప్రత్యుత్పత్తి జరిపేది?

జ. బాక్టీరియా, యూగ్లినా

50. సిద్ధ బీజాలు ఏర్పడే విధానాన్ని ఏమంటారు?

జ. స్పోరులేషన్

51. ఈస్ట్‌లో కనిపించే అలైంగిక ప్రత్యుత్పత్తి విధానం?

జ. కోరకీభవనం

52. తునకలుగా చేసిన శిలీంధ్ర తంతువులు, అనుకూల పరిస్థితుల్లో పూర్తి శిలీంధ్రాలుగా ఏర్పడడాన్ని ఏమంటారు?

జ. ముక్కలు కావడం

## లైంగిక ప్రత్యుత్పత్తి

53. ఉన్నత స్థాయి మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తి జరగడానికి ఉపయోగపడే భాగం?

జ. పుష్పం

54. స్త్రీ, పురుష బీజ కణాల కలయిక వల్ల జరిగే ప్రత్యుత్పత్తి?

జ. లైంగిక ప్రత్యుత్పత్తి

55. పుష్పంలోని పురుష ప్రత్యుత్పత్తి అవయవాలు?

జ. కేసరావళి

56. పుష్పంలోని స్త్రీ ప్రత్యుత్పత్తి అవయవాలు ?

జ. అండకోశం

57. పరాగ రేణువులు ఏర్పడే భాగం?

జ. పరాగ కోశం

58. అండాశయం నుంచి బయలుదేరిన పొడవైన నాళాన్ని ఏమంటారు?

జ. కీలం

SAKSHI

59. కీలం చివర ఉండే విశాల భాగం?
జ. కీలాగ్రం

60. అండాశయంలో అండాలు ఎక్కడ ఉంటాయి?
జ. అండన్యాస స్థానంపై

61. పుప్పొడి రేణువుల అధ్యయనాన్ని ఏమంటారు?
జ. సిద్ధబీజ శాస్త్రం (Palynology)

62. పుష్పంలో పరాగ కోశంలో అభివృద్ధి చెందే పరాగ రేణువులనేమంటారు?
జ. సూక్ష్మ సిద్ధ బీజాలు

63. పరాగ రేణువులు ఏ స్థితిలో ఉంటాయి?
జ. ఏక స్థితి

64. పరాగ కోశంలో ప్రతి పరాగ మాతృ కణం క్షయకరణ విభజన చెంది ఎన్ని కణాలు ఏర్పరుస్తుంది?
జ. 4 ఏకస్థితిక కణాలు

65. అండంలోని కణజాలాన్ని ఏమంటారు?
జ. అండాంత కణజాలం

66. అండం చుట్టూ కప్పి ఉండే కవచాల సంఖ్య ?
జ. 2

67. రెండు అండ కవచాలు అండాన్ని పూర్తిగా కప్పకుండా వదిలి వేసిన చిన్న రంధ్రం?
జ. అండద్వారం

68. అండం కింది భాగంలో రెండు కవచాలు ప్రారంభమయ్యే స్థలాన్ని ఏమంటారు?
జ. ఛాలాజా(chalaza)

69. అండాంత కణజాలంలోని ఓ మాతృ కణం నుంచి ఏర్పడే కణాల సంఖ్య?
జ. 4 ఏకస్థితిక కణాలు

SAKSHI

70. పిండ కోశానికి మరో పేరు?

జ. స్త్రీ సంయోగ బీజదం

71. పరిణతి చెందిన పిండకోశంలో ఉండే కణాల సంఖ్య ?

జ. 7 కణాలు

| | |
|---|---|
| స్త్రీ బీజకణం | –1 |
| సహాయక కణాలు | –2 |
| ప్రతిపాదకాలు | –3 |
| కేంద్రక కణం | –1 |
| | ------- |
| | 7 కణాలు |
| | ------- |

72. పిండ కోశంలోని కేంద్రక కణంలో ఉండే క్రోమోసోముల స్థితి?

జ. ద్వయ స్థితి(2n)

73. పరాగ నాళాన్ని స్త్రీ బీజకణం దగ్గరకు కదిలేటట్లు చేయడానికి తోడ్పడే కణాలు?

జ. సహాయక కణాలు లేదా సినర్జిడ్స్

74. పిండ కోశంలో ఛలాజా వైపు ఉండే కణాలు ?

జ. ప్రతిపాద కణాలు

75. పురుష, స్త్రీ సంయోగ బీజాల కలయికను ఏమంటారు?

జ. ఫలదీకరణం

76. ఒకే మొక్కలో స్త్రీ, పురుష బీజ కణాల కలయికను ఏమంటారు?

జ. ఆత్మ పరాగ సంపర్కం

77. పరాగ నాళంలో ఉండే పురుష కేంద్రకాల సంఖ్య ?

జ. 2

78. ఓ పురుష కేంద్రకం, స్త్రీ బీజకణంతో సంయోగం చెందగా ఏర్పడేది?

జ. సంయుక్త బీజం

**79. ఓ పురుష కేంద్రకం(1n), ద్వయస్థితిక దశలో ఉండే ద్వితీయ కేంద్రకం (2n)తో సంయోగం చెంది ఏర్పడే త్రయస్థితిక (3n) కేంద్రకం ?**

జ. అంకురచ్ఛద కేంద్రకం(3n)

**80. పుష్పించే మొక్కల్లో జరిగే అపూర్వ సంఘటన?**

జ. ద్వి ఫలదీకరణం

**81. అంకురచ్ఛదం ఉన్న విత్తనాలకు ఉదాహరణ?**

జ. మొక్కజొన్న, వరి, ఆముదం

**82. అంకురచ్ఛద రహిత విత్తనాలకు ఉదాహరణ?**

జ. చిక్కుడు, బఠాణి, శనగ

**83. ఫలదీకరణానంతరం అండాశయం దేనిగా మారుతుంది ?**

జ. ఫలంగా

**84. ఫలదీకరణానంతరం అండాలు వేటిగా మారుతాయి?**

జ. విత్తనాలుగా

**85. ఫలదీకరణానంతరం అండ కవచాలు వేటిగా మారుతాయి?**

జ. విత్తన కవచాలుగా

**86. బాగా ఏర్పడిన పిండంలో వేరు భాగాన్ని సూచించేది?**

జ. ప్రథమ మూలం

**87. ఫలదీకరణ పూర్తయిన తర్వాత సంయుక్త బీజం దేనిగా మారుతుంది?**

జ. పిండంగా

**88. ఫలదళాలు ఉండే భాగం?**

జ. అండకోశం

ఄ

**89. పిండ కోశంలో ఫలదీకరణం చెందే సమయంలో ద్వయ స్థితిక స్థితిలో ఉండే భాగం ?**

జ. ద్వితీయ కేంద్రకం.

SAKSHI